ఏపి హేతువాద సంఘం కోశాధికారిగా రాచపాలెం రఘు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ఏ.పి.హేతువాద సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఒంగోలు లోని మల్లయ్య లింగం భవన్ నందు ఏ.పి. హేతువాద సంఘం రాష్ట్ర మహాసభలు జరిగాయి. ఈసందర్భంగా శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాకు చెందిన రచయిత, రత్నమ్మ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ డాక్టర్ రాచపాలెం రఘును రాష్ట్ర కోశాధికారిగా నియమించడం జరిగింది. ఈసందర్భంగా రాచపాలెం రఘు మాట్లాడుతూ మానవ జాతి ప్రగతికి ప్రశ్నించడం ప్రధానం. ఆ ప్రశ్న హేతువాదం, నాస్తికత్వం, మానవవాదం, శాస్త్రీయ దృక్పథం నుండి పుడతాయి. అటువంటి ప్రశ్నలవల్లే ఈనాడు సమాజం ఇంత అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో నాస్తిక కేంద్రం డైరెక్టర్ డాక్టర్ సమరం,విజ్ఞాన దర్శిని చైర్మన్ టి.రమేష్తదితరులురాచపాలెం రఘును అభినందించారు.

విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

మంగళవారం 12, నవంబరు -2024 4 పేజీలు

రైతుపక్షపాతిచంద్రబాబు
ఆత్మకూరులో మంత్రి ఆనం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: ఆంధ్రప్రదేశ్ సూక్ష్మనీటి పారుదల పథకం ద్వారా బిందు, తుంపర్ల సేద్య పరికరాలను, ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో స్ప్రేయర్లను రైతులకు అందజేసిన రాష్ట్ర దేవాదాయ శాఖమంత్రి ఆనంరామనారాయణ రెడ్డి.ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో 214 మంది రైతులకు2.55 కోట్ల విలువైన డ్రిప్, స్ప్రింకర్ల పరికరాలను 1.96 కోట్ల ప్రభుత్వ రాయితీతో పంపిణీ చేసిన మంత్రిరైతులతో ముఖాముఖిగా మాట్లాడి వారు పొందిన పరికరాల విలువ, ప్రభుత్వం చెల్లించిన రాయితీ వివరాలు తెలుసుకున్న మంత్రి. మంత్రి చొరవతో పెద్దఎత్తున పరికరాలనురాయితీతో అందజేసిన సీఎంచంద్రబాబు నాయుడుకి ప్రత్యేకకృతజ్ఞతలు తెలిపిన అన్నదాతలు. అనంతరం మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మీడియాతో మాట్లాడుతూఇది రైతు

2

ప్రజా ఫిర్యాదులకు చట్టపరంగా న్యాయం చేస్తాం-ఎస్పి కృష్ణ కాంత్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ నందు నిర్వహించిన 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 98 ఫిర్యాదులు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను యస్పి ఆదేశించరు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాదిదారులతో యస్పి మాట్లాడి వారి సమస్యలను అడిగితెలుసుకున్నారు.వచ్చిన ఫిర్యాదుల్లో హైదరాబాదుకు చెందిన ఊర్మిళ, సునీత, అంజలి అనే వారు కోటి అనే వ్యక్తి ద్వారా నెల్లూరుకు చెందిన కార్తీక్ రెడ్డి, సుధాకర్ అనే వ్యక్తులకు లక్షకు రెండు లక్షలు ఇస్తామని నమ్మించి 20 లక్షలు తీసుకొని మోసం చేసారని, నగదు ఇవ్వకుండా బెదిరిస్తున్నారని ఫిర్యాదు చేయగా, వెంటనే విచారించి న్యాయం చేయాలని రూరల్ డీస్పీ నిఆదేశించారు. వేదాయపాలెం పరిధికి చెందిన ముంతాజ్ కుమారు నికిశశిధర్ అనే వారికి సాఫ్ట్వేర్ ఉద్యోగం ఇప్పిస్తానని గౌతమి, హేమంత్ గౌతమ్ అనే వాళ్ళు నమ్మించి4.50 లక్షలు నగదు తీసుకొని, ఉద్యోగం లేకనగదు తిరిగిఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేసున్నారని, న్యాయం చేయాలని కోరగా వెంటనే విచారించి చర్యలు తీసుకోవాలని యస్పిఆదేశించారు.రేణిగుంటకు చెందిన మహిళ యొక్క పొలం కందుకూరు రూరల్ పరిధిలో ఉండగా,అదే ప్రాంతానికి చెందిన జాహ్నవికి పొలం కౌలుకు ఇస్తే, కౌలు ఇవ్వకుండా, పొలం తిరిగి ఇవ్వకుండా బెదిరిస్తూ, అవమానపరుస్తున్నారని ఫిర్యాదు చేయగా, వెంటనే విచారించి న్యాయం చేయాలని కందుకూరు డీస్పీనిఆదేశించిన యస్పి.మనుబోలు పరిధికి చెందిన సురేష్ అనే రైతు, అదే ప్రాంతానికి చెందిన ప్రసన్న కుమార్ రెడ్డికి 76 లక్షల విలువ గల ధాన్యం అమ్మగా, నగదు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నాడని ఫిర్యాదు చేయగా, వెంటనే విచారించి న్యాయం చేయాలని రూరల్ డీస్పీని ఆదేశించిన యస్పి. బాలాజీనగర్ పరిధికి చెందిన వృద్ధురాలని కొడుకు కోడలు ప్రతి చిన్న విషయానికి వేధిస్తున్నారని, గొలగమూడికి చెందిన సీనియర్ సిటిజన్ ను కొడుకుఇబ్బంది పెడుతున్నాడని ఫిర్యాదు చేయగా, వెంటనే విచారించి వారికి ఉపసమనం కలిగించాలని,సంతపేటకు చెందిన మహిళ తమ్ముడు లైన్ మెన్ గా చేస్తూ ఇటీవల చనిపోయాడని, ఆ మరణంపై అనుమానంగా ఉందని, సమగ్రదర్యాప్తు జరిపి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.దగదర్తి పరిధికి చెందిన మహిళను సంగంకి చెందిన మరో మహిళను భర్త, అత్తమామలు అధిక కట్నం కోసం వేధిస్తూ ఇంటి నుండి గెంటివేసారని ఫిర్యాదు చేయగా విచారించి న్యాయం చేయాలని, కౌన్సెలింగ్ నిర్వహించి, కుటుంబాన్ని చక్కదిద్దాలని అధికారులను ఆదేశించిన ఎస్పీ.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామన్నారు.

భర్త వేధింపులకు వివాహిత ఆత్మహత్య

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలు మండలం పాతబిట్రగుంట అరుంధతివాడకు చెందిన బొడ్డు బాలాజీకి 10సంవత్స రాలక్రితం గుడ్లూరుమండలం నర్సాపురం గ్రామానికిచెందిన లలితతో పెద్దలు వివాహం చేశారు. ఇద్దరుపిల్లలు. వివాహ అనంతరం బాలాజీ మద్యానికి బానిసై ఎటువంటి పనిచేయకుండా భార్య పిల్లలు కుటుంబపోషణ నిమిత్తం అప్పులుచేస్తున్నాడు. విషయంఅడిగినభార్యలలితను శారీరకంగా, మానసికంగా, వేధిస్తూ తరచూ భార్యలలితతో గొడవలు పెట్టుకుని ఆమెనికొట్టడం తిట్టడం చేస్తున్నాడు. వేధింపులు తట్టుకోలేక పలుమార్లు పుట్టింటికి వెళ్ళిన భార్య లలితను తిరిగి కాపురానికి పెద్దలసమక్షంలో మాట్లాడుకుని తెచ్చుకునేవాడు. ఇదేమాదిరిగానే గ్రామంలో పలువురితో అనేకసార్లుగొడవలు పడుతుండేవాడు. అప్పులుచేసి తాగి కుటుంబాన్ని పట్టించుకోకుండా తిరుగుతున్న భర్త బాలాజీని ప్రశ్నించిన భార్యను గత మూడురోజులనుండి వేధి స్తున్నందున వేధింపులు తట్టుకోలేక విషయాన్ని పుట్టింటి వారికి తెలియపరిచి తనను పుట్టింటికితీసుకెళ్ళమని చెప్పినట్లు మరుసటి దినం తీసుకెళ్తామని వారుచెప్పినట్లు తెలిసింది. ఈలోపేభర్త బాలాజీవేధింపులు తట్టుకోలేక గత్యంతరం లేనిస్థితిలో పురుగుమందు తాగిఆత్మహత్య చేసుకున్నట్లు, మృతురాలిఅన్న యడవల్లినరసింగరావు బిట్రగుంట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈమేరకుకేసునమోదుచేసిన బిట్రగుంట యస్సై భోజ్యానాయక్ సోమవారంబొడ్డుబాలాజీని అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించాడు.

అక్రమ కేసులకు భయపడే ప్రసక్తే లేదు
మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి వెల్లడి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: ఎన్ని అక్రమ కేసులు బనాయించిన తాను భయపడే ప్రసక్తే లేదని మాజీ మంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు వెంకటాచలం పోలీస్ స్టేషన్ వద్ద సోమవారం ఆయన మీడియాతో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మూడు లక్షల రూపాయలు లంచం తీసుకున్నారన్న ఆరోపణలకు సంబంధించిన విషయాలు సోషల్ మీడియాలో షేర్ చేశామన్న కారణంతో పోలీసులు నోటీసులు జారీ చేశారని దీనికి సంబంధించి విచారణకుహాజరయ్యానన్నారు.సోమిరెడ్డి బలహీన వ్యక్తిని తనకు సరైన పోటీ కానే కాదన్నారు. ప్రజల మద్దతు తనకే ఉందన్నారు. గత ఎన్నికలకు ముందు చంద్రబాబు నాయుడు మోసపూరితమైన వాగ్దానాలతో ప్రజలు నిండా మోసం చేశారన్నారు. ఎన్ని కేసులు పెట్టిన మరింత నిర్మించిన ఉత్సాహంతో సోమిరెడ్డి అవినీతిని బయటపెడతానన్నారు. సోమిరెడ్డి తో రాజీ పడే ఆసక్తి లేదని భవిష్యత్తులో కూడా తమ పోరాటం మరింతగా ఉంటుందన్నారు.

భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డులను పునరుద్ధరించాలి :ఏఐటీయూసి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డును వెంటనే పునరుద్ధరించాలని అలాగే ఇసుక సమస్యకు శాశ్వతంగా పరిష్కారం చూపాలని ఏఐటియూసి ఆధ్వర్యంలోని భవన నిర్మాణ కార్మిక సంఘం డిమాండ్ చేసింది. భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సోమవారం నెల్లూరులోని జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట భవన నిర్మాణ కార్మికులు ధర్నా కార్యక్రమం నిర్వహించి అనంతరం జిల్లా కలెక్టర్కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శంకర్ కిషోర్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ముక్తియార్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు, ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు కె ఆంజనేయులు మాట్లా డుతూ రాష్ట్రంలో ఇసుక సమస్య వలన అనేకమంది భవన నిర్మాణ కార్మికులు పనులు లేక జరుగుబాటు లేక ఆత్మహత్యలు చేసుకున్నారని ఇది గత ప్రభుత్వం వైఫల్యం నిదర్శనం. అయితే తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఎన్నికల ప్రచారంలో అధికారం చేపట్టిన వెంటనే భవన నిర్మాణ కార్మికులకు సంబంధించిన వెల్ఫేర్ బోర్డును పునరుద్ధరిస్తారని హామీ ఇచ్చారని కానీ అధికారం చేపట్టి ఇంత కాలమైనా ఆ విషయమే మాట్లాడకపోవడంలో ఆంతర్యమేమిటో వెంటనే ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం చేసిన నిర్లక్ష్యం వల్లనే భవన నిర్మాణ కార్మికులు యావత్తు రాష్ట్రంలో కూటమికి మద్దతు పలికి అధికారం చేపట్టేందుకు సహకారాన్ని అందించారని ఆరోజు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తన ఎన్నికల మేనిఫెస్టోలో కూడా భవన నిర్మాణ కార్మికులకు న్యాయం చేస్తానని ప్రకటించారు కానీ ఈరోజుకు కూడా అది ఆచరణలో లేదని దానివల్ల భవన నిర్మాణ కార్మికులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ముఖ్యంగా ఇసుక విషయంలో ఒక శాశ్వతమైన పరిష్కారాన్ని రాష్ట్ర ప్రభుత్వం చూపాలని ఆయన డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు నుండి ఒక నెల్లూరు జిల్లాలోనే దాదాపు 5 కోట్ల రూపాయలు కార్మికులకు రావలసి ఉన్నదని బోర్డు ఏర్పడి క్లైములు పరిష్కారం కోసం కార్మికులు ఆశగా ఎదురుచూస్తున్నారు ప్రభుత్వం తక్షణం ఈ విషయంలో తగు చర్యలు తీసుకునేందుకు అధికారులకు ఆదేశిస్తూ ఒక ప్రకటన చేసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెంటనే భవన నిర్మాణ కార్మికులకు గుర్తింపు కార్డులు మంజూరు చేసి ఐదేళ్లుగా పెండింగ్లో ఉన్న క్లైములనుపరిష్కరించాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు మహిళా కార్మికులు పాల్గొన్నారు.

కరూర్ వైశ్యా బ్యాంక్ శాఖను ప్రారంభించిన కమిషనర్

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్ :నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని స్థానిక పొదలకూరు రోడ్డు ఎన్.సి.సి కాలనీ ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన కరూర్ వైశ్యా బ్యాంక్ శాఖను కమిషనర్ సూర్య తేజ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకింగ్ రంగంలో ఎంతో విశిష్టత కలిగిన కరూర్ వైశ్యా బ్యాంక్ నెల్లూరు నగరంలో మూడవ శాఖను స్థానికంగా ఏర్పాటు చేసి బ్యాంకింగ్ సేవలను అందుబాటులోకి తెచ్చారని తెలిపారు. బ్యాంకింగ్ సేవలను ప్రజలు వినియోగించుకోవాలని కమిషనర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ అనూష, బ్యాంక్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ సత్యనారాయణ, బ్రాంచ్ మేనేజర్ ఇమ్రాన్, సిబ్బంది పాల్గొన్నారు.

గర్భవతులు రక్తహీనతను అధికమించాలి

విశాలాంధ్ర -కావలి : డాక్టర్ రామ్ సెంటర్ విశ్వోదయ,వెంగళరావు నగర్ అర్బన్ హెల్త్ సెంటర్ అధ్వర్యంలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ పథకము క్రింద సోమవారం గర్భవతులకు, బాలింతలకు వైద్య శిబిరం నిర్వహించారు.డాక్టర్ రామ్ సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహరరెడ్డి, డైరెక్టర్ కూనం తాతిరెడ్డి , సామాజిక కార్యకర్త యం.మాలకొండారెడ్డి మాట్లాడుతూ గర్భవతులు , బాలింతలు , కిషోర్ బాలికలు పౌష్టికాహారం తీసుకోవాలని, ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా డాక్టర్స్ వద్ద వైద్యపరీక్షలు చేయించుకోవాలని, ప్రతి ఒక్కరూ రక్తహీనత లేకుండా చూసుకోవాలని, లింగవివక్షత వుండరాదని అవగాహన కల్పించారు తదుపరి డాక్టర్ రామ్ సెంటర్ విశ్వోదయ వారు ఐరన్ పొలిక్ సిరప్లు,కాల్షియం,విటమిన్స్ పంపిణీచేశారు.ఈకార్యక్రమంలో డాక్టర్ రామ్ సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహరరెడ్డి, డైరెక్టర్ కూనం తాతిరెడ్డి , సామాజిక కార్యకర్త యం.మాలకొండారెడ్డి,కమ్యూనిటి ఆర్గనైజర్ ప్రసాద్ ,సూపర్వైజర్ సుగుణమ్మ , హెడ్ మేల్ నర్స్ ప్రవీణ్ ,ఎ.యన్.యం లు , ఆషావర్కర్లు , గర్భవతులు , బాలింతలు , పాల్గొన్నారు.

నేడే విడవలూరు మండలం సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-విడవలూరు : విడవలూరు మండలం సర్వసభ్య సమావేశం మంగళవారం నాడు ఉదయం 10:30 గంటలకు జరుగుతుందని ఎంపీడీవో నగేష్ కుమారి సోమవారం తెలిపారు ఈ సమావేశానికి మండలంలోని ఎంపీటీసీ సభ్యులు సర్పంచులు అన్ని ప్రభుత్వ అధికారులు పాల్గొంటారని ఆమె తెలిపారు ఈ సమావేశంలో పలు అభివృద్ధి పనులపై చర్చలు కూడా జరుగుతాయని వారు తెలిపారు

మౌలానా అబుల్ కలాం ఆజాద్ నేటి యువతకు ఆదర్శం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : స్వాతంత్ర్యసమరయోధుడిగా, స్వతంత్ర్య భారతదేశ తొలి విద్యాశాఖమంత్రిగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు యువతరానికి ఎంతో ఆదర్శమని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి దంపతులు అన్నారు. సోమవారం మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా ఆయనకు నివాళులు అర్పించి, సేవలను గుర్తు చేసుకున్నారు. బాలికా విద్యకు పెద్దపీట వేసి, దేశంలోని విద్యావ్యవస్థలో అనేక మార్పులకు కారణమయ్యారన్నారు. ఉచిత నిర్బంధ విద్య, వయోజన విద్యను ప్రవేశపెట్టి సత్ఫలితాలను సాధించారన్నారు. ఎంతో దూరదృష్టితో ఆలోచించి ఐఐటీలు, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్‌ను ఏర్పాటు చేశారన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ చూపిన బాటలో పయనించి రాష్ట్రంలో ముఖ్యంగా నెల్లూరు జిల్లాలో విద్యాభివృద్ధికి కృషి చేద్దామని పిలుపునిచ్చారు.

రైతుపక్షపాతిచంద్రబాబు

(మొదటి పేజీ తరువాయి)

సంక్షేమ ప్రభుత్వం. నిరంతరం అన్నదాత బాగుకోరే మంచి ప్రభుత్వం. మా ప్రభుత్వం అని మంత్రి అన్నారు.గత ప్రభుత్వం వ్యవసాయరంగాన్ని నిర్లక్ష్యం చేసి రైతాంగాన్ని విస్మరించి అనేక సంక్షేమ పథకాలను అమలుచేయలేదు.వ్యవసాయ రంగాన్ని మరింత లాభసాటిగా చేసేందుకు రైతాంగానికి అన్ని విధాల అండగాఉంటూ పెద్ద ఎత్తున రాయితీపై పరికరాలను అందజేస్తున్నాం ఇది నిరంతరం కొనసాగే ప్రక్రియ అని ఆనం అన్నారు.గత ప్రభుత్వం చేసిన అప్పులతో ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతుకు మేలు చేయాలనే లక్ష్యంతోనే ముఖ్యమంత్రి వ్యవసాయ రంగానికి కోట్లాది రూపాయల నిధులు మంజూరుచేస్తున్నారు. అన్నదాతలందరూ ఈ విషయాన్ని గమనించి ప్రభుత్వానికి అండగా నిలవాలి. 2023-24 లో గత ప్రభుత్వం పామ్ ఆయిల్ రైతులకు ఇవ్వని సబ్సిడీ నగదును కూడా ప్రస్తుతం తమ ప్రభుత్వం మంజూరు చేసిందని సామాన్యమైన రైతులు, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసే ప్రభుత్వంఎన్డీఏ ప్రభుత్వం.రైతు పక్షపాతిగా అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు నాయుడుకి రైతులందరూ తరపున ప్రత్యేక ధన్యవాదాలుతెలియజేస్తున్నాను అని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్డీఓ,గిరి నాయుడు తెలుగుదేశం పార్టీమండల నాయకులు వ్యవసాయ శాఖ అధికారులు మండల ఇతర శాఖల అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ పలువురికి ఆదర్శ ప్రాయుడు

విశాలాంధ్ర -కావలి : స్వాతంత్ర్య సమర యోధుడు,భారత రత్న, మౌలానా అబుల్ కలాం ఆజాద్ రాజకీయ వేత్తలకు ప్రజా ప్రతినిధులకు ఆదర్శ ప్రాయుడని లోక్ అదాలత్ సభ్యులు మరియు గిరిజన సంక్షేమ గురుకుల బాలురు పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు యం.మాలకొండా రెడ్డి పేర్కొన్నారు.సోమవారం గిరిజన సంక్షేమ గురుకుల బాలురు పాఠశాల (వెంగళరావు నగర్) లో పాఠశాల ఆవరణలో భారత రత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ 136 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఆయన పుట్టిన రోజున జాతీయ విద్యా దినోత్సవం ను ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నారు.మాల కొండా రెడ్డి మాట్లాడుతూ భారత దేశ మొదటి విద్యాశాఖ మంత్రి గా పని చేసి భారత దేశంలో విద్యా వ్యవస్థ ను రూప కల్పన చేసిన గొప్ప దేశభక్తుడు అని తెలిపారు.ఆయన దేశం కోసం స్వాతంత్ర్య పోరాటంలో జైలు జీవితం అనుభవించిన త్యాగశీలి అని తెలిపారు. గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ నరేంద్ర శ్యాం సుధాకర్ గారి అధ్వర్యంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఆయన మాట్లాడుతూ భారత దేశంలో విద్యా వ్యవస్థను నిర్మించి విద్యా ప్రాముఖ్యత ను దేశ ప్రజలకు తెలియజేశారు.

రెడ్ క్రాస్‌కు భారీ విరాళం అందించిన విశ్రాంత ఉపాధ్యాయ దంపతులు :అభినందించిన ఆర్డీఓ వంశీకృష్ణ

విశాలాంధ్ర -కావలి : త్వరలో ప్రారంభం కానున్న రెడ్ క్రాస్ తలసేమియా ఆసుపత్రి నిర్వహణ కొరకు విశ్రాంత ప్రధానోపాధ్యాయులు యాలమూరి కొండారెడ్డి, ఆయన భార్య, విశ్రాంత ఉపాధ్యాయిని అరుణ భారతీదేవి కలసి ఒక లక్ష ఇరవై ఆరు వేల రూపాయలు విరాళం రెడ్ క్రాస్ అధ్యక్షులు, ఆర్డీఓ యం సన్నీ వంశీకృష్ణ కు అందజేశారు. ఈ సందర్భంగా దాత కొండారెడ్డి మాట్లాడుతూ, కావలి లాంటి చిన్న పట్టణంలో తలసేమియా ఆసుపత్రి నిర్మాణం హర్షణీయం అని, ఇటీవల ఆసుపత్రి ఏర్పాటుకు దాతలు సహకరించాలన్న ఆర్డీఓ వంశీకృష్ణ పిలుపు మేరకు స్పందించి తమ దంపతుల ఉద్యోగవిరమణ ప్రయోజన మొత్తం నుండి విరాళం అందించినట్లు తెలిపారు. ఆర్డీఓ వంశీకృష్ణ దాత కొండారెడ్డిని ఘనంగా సత్కరించారు. అనంతరం ఆర్డీఓ మాట్లాడుతూ, కావలి తలసేమియా ఆసుపత్రిని దేశంలోనే ఆదర్శ కేంద్రంగా తీర్చిదిద్దుతామని, దాతలు ముందుకు వచ్చి తలసేమియా బాధిత బాలలకు ప్రాణాలను కాపాడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ డి రవిప్రకాష్, కోశాధికారి కలికి శ్రీహరి రెడ్డి, తలసేమియా కేంద్రం కన్వీనర్ కె హరినారప రెడ్డి, రెడ్ క్రాస్ పరిపాలనాధికారి బి యస్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఏఎన్ఎంలను ఇతర విధులతో ఒత్తిడికి గురిచేయ వద్దు

విశాలాంధ్ర -జలదంకి : సచివాలయ పరిధిలో పనిచేసే ఏఎన్ఎం లు రాష్ట్ర, జిల్లా ఆరోగ్య వైద్యాధికారులు ఆదేశాల మేరకు విధులు నిర్వహిస్తూ అనేక ఒత్తిడిలకు గురవుతున్నారని, మరల సర్వేల పేరుతో అదనపు బాధ్యతలు అప్పగించి ఏఎన్ఎం లకు తలకు మించిన భారం పెట్టవద్దని కోరుతూ జలదంకి మండల ప్రజా పరిషత్ అధికారికి ఆంధ్రప్రదేశ్ హెల్త్ అడ్మినిస్ట్రేషన్ అండ్ మెడికల్ సర్వీసెస్ అసోసియేషన్ కావలి తాలూకా ప్రెసిడెంట్ సోమేశ్వరరావు సెక్రటరీ నరసయ్య లు వినతి పత్రం అందజేశారు. ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన జీవోను ఈ వినత పత్రంలో జత చేశారు. ఎంపీడీవో భాస్కర్ సానుకూలంగా స్పందించడంతో వైద్యాధికారులు ఎంపీడీవో కి ధన్యవాదాలు తెలిపారు. ట్రెజరర్ హరిప్రసాద్, మహిళా వింగ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వజ్రమ్మ జాయింట్ సెక్రటరీ వాసుదేవ్ ఇతర గ్రామ సచివాలయ ఆరోగ్య సిబ్బంది ఎంపీడీవో కి ధన్యవాదాలు తెలిపిన వారిలో ఉన్నారు.

భక్తులతో కిటకిటలాడిన వరికుంటపాడు శివాలయం

34

విశాలాంధ్ర- వరికుంటపాడు : కార్తీక సోమవారం సందర్భంగా వరికుంటపాడు లోని శివాలయం భక్తులతో కిటకిటలాడింది. వేకువజాము నుంచి భక్తులు కార్తీకదీపాలు వెలిగించి పార్వతీ పరమేశ్వరులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు భక్తులకు గోత్రనామాలతో పరమేశ్వరునికి పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు

గడ్డి పొదలతో కమ్మేసిన గ్రామసచివాలయం

విశాలాంధ్ర -బిట్రగుంట: బోగోలు మేజర్ పంచాయితీలోని మూడవ సచివాలయాన్ని గడ్డి పొదలు కమ్మేశాయి. సచివాలయంలో సరైన పర్యవేక్షణ లేకపోవడంతో గడ్డి పొదలు పిచ్చి మొక్కలు విపరీతంగా పెరిగిపోయి విష సర్పాలకు నిలయంగా మారాయి. దాంతో వివిధ పనుల కోసం సచివాలయానికి వచ్చే గ్రామస్తులు భయభ్రాంతులకు గురి అవుతున్నారు విషయాన్ని పంచాయితీ కార్యదర్శి అబ్దుల్ జహీర్ దృష్టికి తీసుకుని పోగా గడ్డిపొదల నిర్మూలనకు గడ్డి మందు పిచికారి చేయిస్తామన్నారు.

ట్రూ అప్ చార్జీలు రద్దు చేయాలి

విశాలాంధ్ర-బుచ్చిరెడ్డిపాలెం: ప్రజలపై విధించిన విద్యుత్ ట్రూఅప్ చార్జీల భారాలను రద్దు చేయాలని సిఐటియు మండల కార్యదర్శి చల్లకొలుసు మల్లికార్జున డిమాండ్ చేశారు. సోమవారం బుచ్చిరెడ్డి పాళెం పట్టణంలో ప్రజా సమస్యలపై ప్రజాపోరు కార్యక్రమాన్ని లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు తాము అధికారంలోకి వస్తే ట్రూఅప్ చార్జీలు రద్దు చేస్తామని , విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని హామీలు ఇచ్చి ఇప్పుడు ప్రజలపై ట్రూఅప్ భారాలను మోపుతుందన్నారు. వెంటనే పెంచిన చార్జీలు తగ్గించాలన్నారు. స్మార్ట్ మీటర్ల పెట్టేందుకు చేస్తున్న ప్రయత్నాన్ని విరమించుకోవాలన్నారు . రాష్ట్రంలో, దేశంలో నిరుద్యోగం నానాటికి పెరిగిపోయి సామాన్య ప్రజలు చేసేందుకు పనులు లేక తినేందుకు తిండి లేక నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానం ప్రకారం వెంటనే ప్రజలకు ఉపాధి చూపించాలన్నారు. నిత్యవసర ధరలు పెరుగుదలను అరికట్టాలన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా 18 రకాల నిత్యావసర వస్తువులను పంపిణీ చేయాలన్నారు, పెట్రోల్ ధరలను తగ్గించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ జానీ బాషా, మండల కార్యదర్శి షేక్ మునీర్ అహ్మద్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు షేక్ ఖాదర్ బాషా , మొలతాటి శ్రీనివాసులు, డివైఎఫ్ఐ నాయకులు దత్త శ్రీ కోటయ్య, సిఐటియు నాయకులు రాదయ్య , రాజయ్య మరియు కార్యకర్తలు పాల్గొంటారు.

కాకాని ,జగన్ రెడ్డి లు ఎన్డీఏ విమర్శించడం విడ్డూరంగా ఉంది

25

విశాలాంధ్ర-ముత్తుకూరు : మాజీ మంత్రి కా కాని గోవర్ధన్ రెడ్డి, మాజీ ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్రెడ్డి ఎన్ డి ఏ ఓటమి ప్రభుత్వం పోలీసుల గురించి, ప్రభుత్వ పథకాల గురించి మాట్లాడితే విడ్డూరంగా ఉందని లిసర్వేపల్లి నియోజక వర్గం జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు సోమవారం సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయం లో విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి, సర్వేపల్లి నియోజకవర్గంలో కాకాని గోవర్ధన్ రెడ్డి లు ఐదు సంవత్సరాల పాటు మీ పాలనలో పోలీసు వ్యవస్థను కావచ్చు, రెవిన్యూ వ్యవస్థను కావచ్చు ఏ విధంగా మీ స్వార్ధాలకు వినియోగించు కున్నారో రాష్ట్ర ప్రజలందరూ గమనించడం జరిగింది అన్నారు. అందుకే ప్రజలు వద్దురా ఈ వైసీపీ పాలన కావాలి మాకు ఎన్డీఏ కూటమి ప్రజా ప్రభుత్వం అని మనస్ఫూర్తిగా కోరుకోవడం జరిగిందన్నారు. అయినా సరే సిగ్గు ఎగ్గు లేకుండా ఇంకా మీడియా సమావేశాలు పెట్టి మాట్లాడుతున్నారంటే మీరు ఈ రాష్ట్రానికి ఏమి చేశారో వివరణ ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఇవ్వలేనప్పుడు కూటమి ప్రభుత్వం గురించి గానీ ప్రభుత్వ పథకాల గురించి గానీ మాట్లాడే అర్హత మీకు లేదన్నారు. ఐదేళ్ల వైసిపి పాలనలో పోలీసు వ్యవస్థను అడ్డం పెట్టుకొని పేదల మీద బడుగు బలహీన వర్గాల మీద అక్రమ కేసులు బనాయించి ,అవినీతి అక్రమాలకు పాల్పడి పరదాలు కట్టుకుని ప్రజల్లో తిరిగి రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి రాష్ట్ర ప్రజలు భయభ్రాంతులకు గురై ఈ ప్రభుత్వం మనకొద్దు మళ్లీ గెలిస్తే మన బతుకులు జైలు పాలే అనే ఆలోచనతో డిపాజిట్లు కూడా లేకుండా ఓడించడం జరిగిందన్నారు.సిగ్గు శరం లేకుండా మీడియా సమావేశాలు పెట్టి మాట్లాడుతున్నారంటే అయ్యా జగన్ రెడ్డి అయ్యా కాకాని గోవర్ధన్ రెడ్డి మీ అవినీతికి అక్రమాలకు అడ్డు అదుపు లేకుండా ఉంది .కాబట్టే రాష్ట్ర ప్రజలు ఈమాకొద్దు వైసిపి ప్రభుత్వం అని చెప్పి ఓడించి మాకు కావాలి ప్రజా ప్రభుత్వం మా రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే ఎన్ డి ఏ కూటమితోనే సాధ్యమని చెప్పి ఎన్డీఏ కూటమిని గెలిపించారన్న విషయాన్ని మీరు గుర్తుంచు కోవాలని, ఇప్పటికైనా ఫోటోని ప్రభుత్వం విధానాలపై విమర్శించడం తగదని హెచ్చరించారు.

పెండింగ్ కేసులు సత్వరమే పరిష్కరించండి

విశాలాంధ్ర-నెల్లూరు కార్పొరేషన్ : రెవెన్యూ కోర్టులలో పెండింగ్ కేసులు సత్వరమే పరిష్కరించాలని బిసి అడ్వకేట్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ఇర్ల వెంకటరమణయ్య కోరారు. సోమవారం నెల్లూరు కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో పాల్గొని జేసీ కార్తీక్ నకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రమణయ్య మాట్లాడుతూ రెవెన్యూ కోర్టులలో పెండింగ్ లో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. గత ప్రభుత్వంలో భూముల రి సర్వే పేరిట అనేక అవకతవకులు జరిగాయని, రీ సర్వేలో లోపాలను సరిదిద్దాలని కోరారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల భూములు ఆక్రమణ ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో న్యాయవాదులు హఫీజ్, ప్రసాద్, బహుజన నాయకులు బాబురావు, దాసు, అంకయ్య, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

అంగ రంగ వైభవంగా కార్తీక సోమవారం శోభ

విశాలాంధ్ర-విడవలూరు : మండలంలోని రామతీర్థం గ్రామంలో వెలసి ఉన్న శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం లో సోమవారం నాడు కార్తీక శోభ అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా విశేష పూజలు నిర్వహించారు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్తీక దీపాలు వెలిగించి మొక్కలు తీర్చుకున్నారు స్వామివారికి అభిషేకాలు అలంకరణ విద్యుత్ అలంకరణ చేయడంతో శివాలయం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శివ స్వామి శ్రీకాంత్ స్వామి శ్రీనివాసులు స్వామి తదితరులు పాల్గొన్నారు.

బస్సును ఢీకొన్న కారు.. ఒకరి మృతి

విశాలాంధ్ర- కావలి రూరల్: బస్సును కారు ఢీకొనడంతో అందులో ఉన్న వ్యక్తి మరణించిన సంఘటన సోమవారం కావలి మండలం గౌరవరం దగ్గర చూడు తీసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు మేరకు వెంకటాచలం మండలం, నిడిగుంట గ్రామము, పాటిమీద హరిజన వాడకు చెందిన గుండాబత్తిన లోకేష్ 31 సం.లు, తనకి రెండు ప్రైవేటు బస్సులు ఉన్నట్లు, సదరు బస్సులకు అప్పుడప్పుడు లోకేసే డ్రైవర్గా పోతున్నట్లు అల్లూరు మండలం, శంభనివారిపాలెం గ్రామానికి చెందిన పెళ్లి వారిని తీసుకుని ప్రకాశం జిల్లా, కొత్తపట్నంనకు వెళ్లి తిరిగి అర్ధరాత్రి 12.00 గంటలకు శంభని వారిపాలెంనకు బయలుదేరింది. మార్గమధ్యంలో కావలి మండలం, గౌరవరం దగ్గర రోడ్ మార్జిన్లో లోకేష్ తన 27 ఔ% 7333నెంబర్ గల బస్సును ఆపి, డ్రైవర్ సీట్ దగ్గర ఉన్న వాటర్ బాటిల్ తీసుకొనుటకు పోగా ఆ సమయంలో ఒంగోలు వైపు నుండి 1233 నెంబర్ గల కారు డ్రైవరు తన కారును అతివేగంగా, అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా నడుపుతూ వచ్చి లోకేష్ ను గుద్దగా, లోకేష్ కు బలమైన రక్త గాయాలై అక్కడికక్కడే చనిపోయినట్లు, లోకేష్ భార్య అయిన గుండాబత్తిని ప్రశాంతి కావలి రూరల్ ఇన్స్పెక్టర్‌కి రిపోర్ట్ ఇవ్వడం జరిగింది . సదరు రిపోర్ట్ మేరకు ఇన్స్పెక్టర్ అయి. రాజేశ్వర రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయుచున్నారు.

బోగోలులో ప్రారంభమైన లిటరసీసర్వే

విశాలాంధ్ర- బిట్ర గుంట: నిరక్షరాస్యత నిర్మూలనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న లిటరసీ సర్వే జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం బోగోలులో ప్రారంభమయింది. సచివాలయ సిబ్బంది నిర్వహిస్తున్న సర్వే తీరును బోగోలు మండల పరిషత్ అభివృద్ధి అధికారి సుబ్రహ్మణ్యం పంచాయితీ కార్యదర్శి అబ్దుల్ జహీర్ తో కలసి పరిశీలించాడు. ఈ సందర్భంగా పలువురికి లిటరసీ సర్వే యొక్క ప్రాధాన్యతను గురించి ఆయన వివరించాడు కార్యక్రమంలో ఆయనతో పాటు సచివాలయ పంచాయితీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

కండలేరు ఎడమకాలువ నుంచి అ య్యగారిపాళెం వెళ్లే కాలువకు కొత్త రూపం

విశాలాంధ్ర-రాపూరు:కండలేరు ఎడ మ కాలువ నుంచి అయ్యగారి పా ళెం వెళ్లే కాలువకు ఐదెళ్ళ తర్వాత కాలువకు పూర్వ వైభవం. సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపి నిధులు మంజూరు చేయించడంతో కాలువ కు మహర్దశ రైతుల భాగస్వామ్యం తో పనులు జరగడంతో ఐదేళ్ల తర్వాత కాలువకు పూర్వవైభవం.

వీరభద్రేశ్వర స్వామికి రుద్రాభిషేకం

11

విశాలాంధ్ర -మనుబోలు: మనుబోలు వెలసి ఉన్న శ్రీ భద్రకాళి సమేత వీరభద్రేశ్వర స్వామి వారి యొక్క దేవస్థానం వద్ద కార్తీకమాసం రెండవ సోమవారం సందర్భంగా వీరభద్రేశ్వర స్వామికి రుద్రాభిషేకం నిర్వహించడం జరిగింది వడమాలతో స్వామివారికి అలంకరణ నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి ఉభయ దాతలుగా మందాటి ఈశ్వరయ్య సుభాషిని గార్లు వ్యవహరించారు అర్చకులు శ్రీనివాసులు భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందజేయడం జరిగింది .

ఉత్తమ ఉపాధ్యాయుని అవార్డు స్వీకరించిన తస్నీమ్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భారతరత్న జనాబ్ మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకల సందర్భంగా జాతీయ విద్య దినోత్సవం వేడుకలు జిల్లా కలెక్టరేట్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ ఓ. ఆనంద్ చేతుల మీదుగా నెల్లూరు నగరం లోని ఫతే ఖాన్ పేట నగరపాలక సంస్థ ఉర్దూ పాఠశాలలో ప్రధానోపాధ్యాయునిగా పనిచేస్తున్న షేక్ తస్నీమ్ అత్యుత్తమ ఉపాధ్యాయుని ప్రతిభా పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాలు,సహచర ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

కావలి ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కాలేజీలు ఏర్పాటు చేయాలి

బీసీ ఐక్యత భవన్ రాష్ట్ర అధ్యక్షుడు అద్దంకి ప్రభాకర్

విశాలాంధ్ర -కావలి : కావలిలో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కాలేజీలు ఏర్పాటు చేయాలని బీసీ ఐక్యత భవన్ అధ్యక్షులు అద్దంకి ప్రభాకర్ సోమవారం ఆర్డిఓ వంశీకృష్ణకు వినతి పత్రాన్ని సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా బీసీ ఐక్యత భవన్ రాష్ట్ర అధ్యక్షుడు అద్దంకి ప్రభాకర్(శివ) మాట్లాడుతూ కావలి నియోజక వర్గంలో రెండు లక్షల మంది కలిగిన పెద్ద నియోజకవర్గ కావలి ఉన్నప్పటికీ ప్రభుత్వ జూనియర్,డిగ్రీ కాలేజ్ లేకపోవడం దురదృష్టం అని ఆయన అన్నారు. 2023 24 విద్యా సంవత్సరంలో పదో తరగతి విద్యార్థులు కావలి టౌన్, రూరల్ కలిపి 1097 మంది ఉన్నారని, ప్రైవేట్ స్కూల్లో 962 పదో తరగతి కలుపుకొని 2059 మంది ఉన్నారని, కావలి పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కాలేజ్ లేకపోవడం వలన చాలామంది విద్యార్థులు మధ్యలోనే ఆగిపోతున్నారని ఆయన అన్నారు, కావున అందరికి ఉచితం విద్య అందించడంలో కావలి ప్రజలు, రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు అందరు కలిసి ముందుకు రావాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ఉరిటి గోవిందు, ప్రధాన కార్యదర్శి చిన్ని వరప్రసాద్, కార్యవర్గ సభ్యులు నారాయణ,మధు, రమేష్,రామయ్య,శ్రీనివాసులు, నాగేశ్వరావు, శివ కోటయ్య,రాజా,వేణు,రాంబాబుపాల్గొన్నారు

ఉత్తర కాలువలో వ్యక్తి గల్లంతు

విశాలాంధ్ర- అనంత సాగరం : సోమశిల ఉత్తర కాలువలో వ్యక్తి గల్లంతైన ఘటన అనంతసాగరం మండలం ఆమనిచెరువెళ్ల గ్రామ పరిధిలో చోటు చేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి సేకరించిన వివరాలకు మేరకు ఆమనిచిరువెళ్ల గ్రామానికి చెందిన షేక్ మస్తాన్వలి వయస్సు 55 సం' అనే వ్యక్తి ప్రమాదవశాత్తు కాలుజారి కాలువలో పడిపోయి గల్లంతయ్యాడు. కేకలు వేసిన ఫలితం లేక కాలువ గట్టుకు వచ్చే ప్రయత్నం బాధితుడు చేసినప్పటికీ కాలువకు రెండువైపులా సిమెంటు కాంక్రీట్ వాలుగా వేసి ఉండడం వల్ల గట్టుకు రాలేక నీటి ప్రవాహంలో కళ్ళముందే గల్లంతయినాడని చూసిన వారు కన్నీరు మున్నీరయ్యారు. విషయం తెలుసుకున్న గ్రామ ప్రజలు బంధువులు విడివిడిగా విడిపోయి సిరివెళ్ల నుండి రామస్వామి పల్లి గ్రామం కాలువ వరకు వ్యక్తి ఆచూకి కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. ఈ విషయం పై పోలీసులకు సమాచారం అందించ్చారని వ్యక్తి బంధువులు తెలిపారు.

అంక భూపాల పురం గ్రామంలో టీడీపీ సభ్యత్వం

విశాలాంధ్ర-వలేటివారి పాలెం : అంకభూపాలపురం గ్రామంలో సోమవారంకందుకూరు నియోజకవర్గ శాసన సభ్యులు ఇంటూరి. నాగేశ్వర్ రావు ఆదేశాల మేరకు గ్రామ పార్టీ అధ్యక్షుడు చెంచు. శ్రీనివాసులు అధ్వరార్యంలో తెలుగు దేశం పార్టీ సభ్యత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు చెంచు. శ్రీనివాసులు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు బక్కమంతల మాల్యాద్రి డీలర్ పంది.లక్ష్మీనారాయణపేరు బోయిన.వెంకటరత్నం బిల్డర్ చెంచు. శ్రీనివాసులు మంగి. లాజరు మల్లెల.అంకయ్య.బత్తుల. సైదులు మంగి. సురేషు బత్తుల.చిన్న వెంకటేశ్వర్లు బింగినేని. మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

సన్నపు రెడ్డి సురేష్ రెడ్డికి బీజేపి జిల్లా నేత బోలా శీను అభినందనలు

విశాలాంధ్ర - మనుబోలు: ఆర్టీసీ నెల్లూరు రీజినల్ జోన్ బోర్డ్ చైర్మన్ గా నియమితులైన జాతీయ జనతా పార్టీ కిసాన్మోర్చి జాతీయ ఉపాధ్యక్షులు సన్నపురెడ్డి సురేష్ రెడ్డికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన బిజెపి జిల్లా నాయకులు బోలా శీను తెలిపారు. మా సురేష్ అన్న మరెన్నో పై స్థాయి లో పదవులు అధిరోహించాలని మనసారా కోరుకుంటూదేశం కోసం ధర్మం కోసం ప్రజల కోసం కార్యకర్తల కోసం మనసా వాచ త్రీకరణ శుద్ధిగా కట్టుబడి పని చైస్తున్న సురేష్ అన్నకు. హ ర్థిక శుభాకాం క్షలు.ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని. ఆర్టీసీ కార్మికులకు ఉద్యోగస్తులకు భద్రత రక్షణ పలు విషయాలు చర్చించడం జరిగినది. ఈ సన్మాన కార్యక్రమంలో బీజేపీ బిజెపి నాయకులు సులమా , ఆరుమూళమురళి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం

విశాలాంధ్ర-నెల్లూరు : కొండాయ పాళెం లోని నగర పాలక ప్రాథమిక పాఠశాల లో సోమవారం భారతరత్న డాక్టర్ మౌలానా అబుల్ కలాం జయంతి సందర్భంగా నవంబర్ 11 న దేశ వ్యాప్తంగా ' జాతీయ విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యం భాస్కర్ రావు విద్యార్థులతో కలిసి ఆయన చిత్ర పటానికి నివాళు లు అర్పించి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర యోధుడు, మానవతా వాది, బహు భాషా కోవిదుడు, భారత దేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ పుట్టిన రోజును జాతీయ విద్యా దినోత్సవం గా జరుపుకోవాలని 2008 న కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ ప్రకటించిందని అన్నారు. ఈ సందర్భంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జీవితం గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సోమేశ్వర రావు, కిరణ్ విద్యా వాలంటీర్ రాశి విద్యార్థులు పాల్గొన్నారు.

ముస్లీం మైనారిటీలను ప్రభుత్వం అదుకోవాలి- పఠాన్

విశాలాంధ్ర-రాపూరు: ముస్లీం మైనారిటీలను ప్రభుత్వం అదుకోవాలని ఆర్ష్ వెల్ఫేర్ అసోసి యేషన్ అధ్య క్షులు పఠాన్ నూరెనభి తెలియజేసారు.పఠాన్ నూరెనభి మిడి యా యాతో మాట్లాడుతూ భారత దేశ మొదటి విద్యాశాఖ మంత్రిగా స్వర్గీయ మౌ లాన అబుల్ కలాం అజాద్ జన్మదిన సందర్భంగా ప్రతిసం వత్సరం భారత దేశ ప్రభుత్వం జాతీయ విద్యా దినోత్సావం నిర్వహించుచున్నారన్నారు. దేశంలో ముస్లీంలు ఆర్థికంగా వెను క బడి ప్రభుత్వ ఉద్యోగాలు లేనం దున,దేశ జనాబా లో 18 శాతం ఉంటే ప్రభుత్వ ఉద్యోగాలు 2 శా తం ముస్లీంలు మాత్రమె ప్రభుత్వ ఉద్యోగులు ఉండడం రాజేంద్ర సచ్చార్ కమిటి చెప్పిన సయ్యద్, పఠాన్,మొగల్,షేక్ కమ్యూనిటి ముస్లీంలకోరకు12 శాతం రిజర్వే షన్లు విద్యా,ప్రభుత్వ ప్రభుత్వ ఉద్యోగాలు,స్కిల్ డెవలప్మెంట్ సెం టర్స్ లు,ప్రభుత్వం ఏర్పాటు చే యాలన,వక్స్ బోర్డు అస్తుల రక్షణ,పాఠశాలలు,కళాశాలలు,ప్రభుత్వ పరంగా ఏర్పాటు చెయ్యాలని, వి ద్యార్థులకు,నిరుద్యోగులకు సబ్సిడీ పారిశ్రామిక లోన్‌లు,చిరువ్యాపా రులకు సబ్సిడీ లోన్లు మైనారిటీలకు ఏర్పాటు చెయ్యాలని స్పందన కార్యా క్రమంలో ఎంఆర్ఓ నర సింహమ్ కు ఎంపిడిఓ భవాని కి వినతి పత్రం ముస్లీం మైనారిటీ నాయకులు సయ్యద్,సిద్ధిక్ లతో కలసిఅందజెయడం జరిగిం దని రాపూరు మండల ఆర్ష్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పఠాన్ నూరెనభి తెలిపారు.

18న ఇళ్ల స్థలాల పై జరిగే ధర్నాను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : పేదలకు గ్రామాలలో మూడు సెంట్లు పట్టణాలలో రెండు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షల చొప్పున మంజూరు చేయాలని కోరుతూ ఈనెల 18వ తేదీన సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం హయాంలో పేదలకు గ్రామాలలో ఒకటిన్నర సెంట్లు, పట్టణాల్లో ఒక సెంటు ఇవ్వటం జరిగింది. ఆయా ఇళ్ల స్థలాలు పట్టణాలకు సుదూరంగా నివాసయోగ్యం కానీ ప్రాంతాలలో కేటాయించడం జరిగింది. అందులో చాలా మంది పేదలకు ఇప్పటివరకు ఇళ్ల స్థలాలు చూపలేదు. ప్రభుత్వం ఇచ్చే ఒక సెంటు స్థలం పేదల నివాసానికి ఏ మాత్రం సరిపోదని భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ), ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆనాడే వైసిపి ప్రభుత్వాన్నికి చెప్పినప్పటికీ ఖతార్ చేయకుండా నాటి ప్రభుత్వం మొండిగా ముందుకెళ్ళింది. కాకి లెక్కలతో 32 లక్షల మందికి ఇళ్లపట్టాలు ఇచ్చినప్పటికీ పేదల ఆ స్థలాలు పట్ల సుముకత చూపలేదు. పైగా ఇంటి నిర్మాణానికి ఇచ్చే ఆర్థిక సహాయం కూడా కేవలం 1.80.000 మాత్రమే ప్రకటించారు. ఆ ఆర్థిక సహాయంతో పునాదులు కూడా పూర్తి చేయలేమని పేదలవ్వరు కూడా ఇంటి నిర్మాణం చేపట్టలేదు. ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికలకు ముందు పేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారు. సిపిఐ సహాయక కార్యదర్శి పి బాల కోటయ్య మాట్లాడుతూ పేదల ఇళ్ల స్థలాల నిర్మాణం కోసం ఆర్థ కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నవంబర్ 18వ తేదీన సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా పేదలతో వ్యక్తిగత అర్జీలు అందించే ఆందోళన కార్యక్రమం చేపట్టింది. ఈ కార్యక్రమంలో వై ఆనందమోహన్, ఏఐవైఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు సిహెచ్ దుర్గాప్రసాద్, ఏఐవైఎఫ్ నాయకులు హరిబాబు పాల్గొన్నారు.

దళితులపై దౌర్జన్యం చేసిన భూస్వామిని అట్రాసిటీ కేసు కింద అరెస్ట్ చెయాలి-పోలయ్య

విశాలాంధ్ర-రాపూరు: దళితులు సాగుచేస్తున్న అసైన్డ్ భూములకు వేసి న కంచెను దౌర్జన్యంగా తగలబెట్టి దళితులు పై దౌర్జన్యము చేసిన అగ్ర కుల భూస్వామి మేకల కృష్ణమనా యుడు పై ఎస్ టి ఎస్ సి అట్రాసిటి కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు డిపి పోలయ్య డిమాండ్ చేసారు. సైదాపురం మండలం, జోగిపల్లి గ్రామంలోని దళితులు సాగు చేస్తున్న అసైన్డ్ భూములకు వేసిన కంచెను తగల బెట్టి దళితులుపై దుర్భాషలాడి దౌర్జన్యం చేసిన అగ్రకుల భూస్వా మి మేకల కృష్ణమనాయుడుపై ఎస్ సి,ఎస్ టి అట్రాసిటి కేసు నమో దు చేసి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. దళితులు సాగు చేస్తున్న అసైన్మెంటు భూములపై అక్రమంగా ఇచ్చిన సెటిల్మెంటు పట్టాలను రద్దు చేయాలనీ డిమాండు చేస్తూ మంగళవారం సై దాపురం మండల తహశీల్దారు వారి కార్యాలయం వద్ద దళితులతో కలిసి ధర్నా చేశారు. అనంతరం తహశీల్దారుకు వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత దళితులు, గిరిజనుల పై దాడులు కొనసాగుతు న్నాయి. మరోవైపున దళితులు, గిరిజనుల భూములను అధికార పార్టీ అండదండలతో భూస్వాము లు ఆక్రమణలు కొనసాగుతున్నా యి అన్నారు. దళితులు, గిరిజను లు పై జరుగుతున్న దాడులను నివారించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని ఈ క్రమంలో జోగిపల్లి గ్రామములోసర్వే నెం.15 లో 15.52 ట్లు ఎకరాల భూ మి ఆదూరిరమణయ్యపేరువున్నది అన్నారు. సదరు భూమిలో ఎస్టేట్ అబాలిష్ యాక్ట్, సీలింగ్ యాక్ట్ ద్వా రా 1976.అక్టోబర్ 26 న సర్వే నెం బర్ 15-2 లో 8 ఎకరాలు భూమిని ప్రభుత్వం స్వాధీనము చేసుకున్న ది. సదరు సర్వే నెం.15-1 లో 8 ఎక రములు భూమిని దళితులకు అసై న్మెంటు పట్టాలుగా మంజూరు చేసి యున్నారన్నారు.అధికార పార్టీ అండదండలతో దళితులు సాగుచేస్తున్న అసైన్డ్ భూములకు వేసిన కంచెను తగలబెట్టి అగ్రకుల భూస్వామి మేకల కృష్ణమనాయుడు పై ఎస్టీ,ఎస్ సి అట్రాసిటి కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని అయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు. దళితులకు రక్షణ కల్పించాలని. జోగిపల్లి గ్రామములోని భూ రీసర్వే లోగుర్తించిన ప్రభు త్వ బంజరు, మిగులు, పోరంబోకు భూములను పేదలకు పంపిణీ చే యాలనీ అయన డిమాండు చేశా డు. లేని పక్షంలో ఉద్యమాన్ని ఉదృ తం చేస్తానని ప్రభుత్వాన్ని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమ ము లో అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా నాయకులు పందిటి వెంకటయ్య, పందిటి కృష్ణయ్య, పందిటి వేణ య్య, తెగచెర్ల పెంచలయ్య, ప్రగతి శీల మహిళా నాయకు లు గడ్డం రమణమ్మ, కురుగొండ శారద పాల్గొన్నారు.

తాళ్లూరు రమణయ్య నాయుడు మృతి

విశాలాంధ్ర - దగదర్తి : మండలానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకుడు, నెల్లూరు జిల్లా కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ మాజీ చైర్మన్ తాళ్లూరు రమణయ్య నాయుడు మృతి చెం దారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి తన సంతపాన్ని తెలియజేసారు. నీతి, నిజాయితీ, విలువలు కలిగిన కల్మషం లేని వ్యక్తి తాళ్లూరు రమణయ్య నాయుడు అని తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానన్నారు. తాళ్లూరు రమణ నాయుడు ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నానని తెలిపారు.

సిమెంట్ రోడ్డు పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర - దగదర్తి : మండలంలోని శ్రీరామ పురం పంచాయతీలోని రామాలింగాపురంలో సిమెంట్ రోడ్డు పను లకు సోమవారం శంకు స్థాపన చేశారు. కావలి శాసనసభ్యులు కావ్య క్రిష్ణారెడ్డి ఆదేశాల మేరకు స్థానిక టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, దగదర్తి మండల టీడీపీ ఇంచార్జి పమిడి రవికుమార్ చౌదరి సిమెంట్ రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంట్ రైతు ప్రధాన కార్యదర్శి జలదంకి శ్రీహరి నాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు అల్లం హనుమంతరావు, చెన్నూరు గ్రామ యూనిట్ ఇంచార్జి పాపన మల్లిఖార్జున రెడ్డి, బి.టి శ్రీనివాసులు రెడ్డి, ఈదల రవికృష్ణారెడ్డి, నలుబోలు రాధాకృష్ణారెడ్డి, రెడ్డిమాచు రవీంద్ర, గాలిసురేష్, గాలి రమేష్, మల్లిఖార్జున, హజరతయ్య పాల్గొన్నారు.

రెవిన్యూ సమస్యలపై ఎంపీపీ ప్రదక్షణలు

విశాలాంధ్ర -మనుబోలు: మనుబోలు మండల పరిషత్ అధ్యక్షురాలు ఎంపీపీ వజ్రమ్మ గత కొద్ది వారాలుగా గ్రీవెన్స్ డేకు వచ్చి తమ రెవిన్ సమస్యపై తహసిల్దార్ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. మండల అధ్యక్షురాలికి సమస్య పరిష్కారం కాకపోతే సామాన్య ప్రజల పరిస్థితి ఏంటండీ పలువురు ప్రశ్నిస్తున్నారు. ప్రతి సోమవారం సమస్యల పరిష్కారానికి గ్రీవెన్స్ ప్రతి తాహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో, సమస్యలు సమస్యలుగా మిగిలిపోతున్నాయి తప్ప పరిష్కారం కావడం లేదంటూ పలువురు ఆరోపణలు చేస్తున్నారు. ఎంపీపీ గ్రామ సభలో అర్జీ ఇవ్వడంతో పాటు రెవిన్యూ కార్యాలయం చుట్టూ తిరిగిన సమస్య పరిష్కారం కావడం లేదని విశాలాంధ్ర కు తెలిపారు. సమస్యకు పరిష్కారం చూపండి అని ఆదేశాలు జారీ చేసే పదవిలోఉన్న తమ సమస్య పరిష్కారానికి నోచుకోకపోవడం గమనార్హం.

ప్రజల సమస్యలు కన్నా ప్రతిపక్ష నేత హెూదా ముఖ్యమా జగన్ రెడ్డి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తా వించి పరిష్కారం దిశగా అడుగులు వేయడానికి దేవాలయం లాంటి అసెంబ్లీ వేదిక అయినప్పటికీ అసెంబ్లీ సమావేశాలకు వెళ్ళకుండా మొహంచాటేసి ప్రజల సమస్యలను గాలికి వదిలేసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు మూకుమ్మడిగా రాజీనామా చేసి ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రజలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి కూడా ఓట్లువేసి 11 మంది ఎమ్మెల్యేలను గెలిపించిన విషయం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, పులివెందుల ఎమ్మెల్యే వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మర్చిపోయాడేమోననే అనుమానం కలుగుతుందని మోషే మండిపడ్డారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రజలు ఇబ్బందులు పడుతున్నా నాకు వచ్చిన నష్టమేమీ లేదని నాకు మాత్రం ప్రతిపక్ష నేత హెూదా కల్పిస్తే అసెంబ్లీకి వస్తానని జగన్మోహన్ రెడ్డి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రం లోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ సారథ్యంలో రాష్ట్ర అభివృద్ధి , ప్రజల సంక్షేమంపై దృష్టిసారించి పరిపాలనను గాడినపెడుతుంటే చూస్తూ ఓర్వలేక నిరాధారమైన ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నాడే తప్ప ప్రజలకు ఏమి అవసరమో కనీస అవగాహన లేని వ్యక్తిగా జగన్మోహన్ రెడ్డి నిలిచిపోయారని మోషే ఆవేదన వ్యక్తంచేశారు. జగన్మోహన్ రెడ్డి ప్రవర్తిస్తున్న తీరు దేనికి నిదర్శనమో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సమాధానం చెప్పాలన్నారు.

విద్యార్థులకు మెరుగైన విద్యకు ప్రిప్రైమరీ టీచర్లకు శిక్షణ

విశాలాంధ్ర-రాపూరు: ప్రైవేట్ పాఠ శాలల్లో చదివే విద్యార్థులకు మెరు గైన విద్యను అందించాలనిబోధనా మెలకువలు పెంపొం దించుకోవాలి ని రాష్ట్ర అప్పుస్మా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నేతాజీ సుబ్బారెడ్డి సూ చించారు.పొదలకూరు కాకతీయ జూనియ ర్ కాలేజ్ లో ఆదివారం అప్పుస్మా సర్వేపల్లి నియోజక వ ర్గం ,రాపూరు యూనిట్ ప్రిప్రైమరీ టీచర్స్ ట్రైనింగ్ కార్యక్రమాన్ని ప్రా రంభించారు. విద్యార్థులకు గుణత్మక విద్యానందించాలని తెలి పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షు లు వెంకటాద్రి, సర్వేపల్లి నియోజక వర్గ అధ్యక్షులు సుబ్బరాయుడు, నియోజకవర్గ గౌరవాధ్యక్షులు శ్రీని వాసులురెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యు లు అమరావతి సురేష్, రాపూరు కార్యదర్శి మహేష్, నెల్లూరు సిటీ ఉపాధ్యక్షులు హరినాథ్, సర్వేపల్లి నియోజకవర్గ సెక్రెటరీ శ్రీమతి పద్మ మేడం, మోటివేటర్ కృష్ణ జ్యోతి (హైదరాబాద్),రాపూరు గడ్ షప్పడ్ ఉపాధ్యాయురాలు సయ్యద్ ఆరీ ఫా పాల్గొన్నారు. రెండు నియోజక వర్గాల నుండి వందమంది ఉపా ధ్యాయులు శిక్షణ పొందారు.